A1TV NEWS

ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 77 బుధవారం సెప్టెంబర్ 20- 2023 పేజీలు 4. వేల :4 /

మన ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులతో

కరువు నేల సుభిక్షం

- సీఎం జగన్

ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 19:
నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మంగళవారం నాడు సీఎం జగన్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కరువు నేలను సస్యశ్యామలం చేస్తూ రూ.224 కోట్లతో నిర్మించిన లక్కసాగరం పంప్ హౌస్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. కర్నూలు జిల్లాలోని కృష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద నిర్మించిన లక్కసాగరం పంప్‌హౌస్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ తర్వాత డోన్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి సాగు, తాగునీరు సరఫరా కానున్నాయని, దీని ద్వారా డోన్, పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లో 77 చెరువులు జలకళను సంతరించుకోనున్నాయని సీఎం తెలిపారు. ఈ పంప్‌హౌస్ వల్ల 10,394 ఎకరాలకు సాగు నీరు, 3 నియోజకవర్గాలకు తాగు నీరు అందనుందన్నారు. ఈ . కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసేలా నూతన ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. లక్కసాగరం కోసం మన ప్రభుత్వం రూ.224 కోట్లు ఖర్చు చేసిందని, రైతుల మంచి చేసేందుకు ముందుంటామని పేర్కొన్నారు.

సీమ నీటి కష్టాలు తెలిసిన ప్రభుత్వం మనది
నీటి విలువ, రాయలసీమ నీటి కష్టాలు తెలిసిన ప్రభుత్వం కాబట్టే అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీరు, తాగు నీరు అందించే చర్యలు తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికలకు 4 నెలలకు ముందు జీవోలు, శంకుస్థాపనలు చేశారని, ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదని, కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామ మాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారని సీఎం విమర్శించారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి పత్తికొండ నియోజకవర్గంలోని 27 గ్రామాలకు, కృష్ణగిరి మండలంలోని 55 గ్రామాలకు, డోన్ మున్సిపాలిటీ, పత్తికొండ ప్రాంతాలకు తాగునీరు అందిస్తోందని సీఎం తెలిపారు. నీటి కొరత సమయంలో కర్నూలు నుంచి నీటిని సరఫరా చేస్తున్నారని చెప్పారు. ఇన్ని రకాలుగా ఉపయోగపడే గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4.5 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు మన ప్రభుత్వం వచ్చాక పెంచిందని పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రధాన కాల్వ నుంచి తూము నిర్మించి గ్రావిటీ ద్వారా ఈ ప్రాజెక్టుకు నీళ్లు కేటాయించే పనులు పూర్తి చేశామని అన్నారు.

మిగతాది 3లో...

రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని

నమ్మితేనే ఆదరించండి

.- సీఎం జగన్

ఆంధ్ర ప్రగతి కర్నూలు జిల్లా సెప్టెంబర్ 19:
వైసీపీ పాలనలో నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ మంచి జరిగిందని భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో ఆదరించండనీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.
కర్నూలు జిల్లా లక్కసాగరం వద్ద హంద్రీ నీవా నుంచి 77 చెరువులకు నీరు ఇచ్చే పంప్ హౌస్ ను లక్క సాగరం వద్ద ఆయన మంగళవారం ప్రారంభించారు.
అనంతరం డోన్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీ, ఎల్లోమీడియాలపై సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు నాయుడు జీవోలు తీసుకువచ్చే వారని అదంతా కేవలం హడావిడి కోసమేనని సీఎం జగన్ విమర్శించారు.

మిగతాది 3లో...

77 చెరువులకు జలకళ కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 19:
డోన్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఏమన్నారంటే...ఆయన మాటల్లోనే
బుగ్గన రాజేంద్రనాథ్, ఆర్థిక శాఖ మంత్రి
అందరికీ నమస్కారం, పండుగ రోజు ఇంటికి వచ్చిన అల్లుడికి బహుమానం ఇచ్చి పంపుతాం, కానీ పండుగ పూట మనకు బహుమానం ఇవ్వడానికి మన అన్న వచ్చారు. కరువు ప్రాంతం డోన్, పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో వర్షపాతం తక్కువ, రకరకాల కరువులతో శతాబ్ధాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రాంతం, డోన్ నియోజకవర్గం ఒక్క ఎకరా కూడా నీటి పారుదల లేని ఇది ఇంతవరకు, ఈ పరిస్థితుల్లో గత సీఎం చంద్రబాబు రెయిన్ గన్‌ల ద్వారా నీటిని కురిపిస్తానన్నాడు కానీ

మన సీఎంగారు 77 చెరువులు, వంద గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందిస్తున్నారు.

ఏసీబీ కోర్టులో చంద్రబాబుపై మరో పీటీ వారెంట్.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 19:
ఏసీబీ కోర్టులో చంద్రబాబుపై మరో పీటీ వారెంట్ దాఖలు అయ్యింది. ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు ప్రధాన ముద్దాయిగా ఏసీబీ కోర్టులో ఏపీ సీఐడీ పీటీ వారెంట్ దాఖలు చేసింది.
ఈ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది.
కాగా ఫైబర్ నెట్ స్కాంలో రూ.115 కోట్ల నిధులు దోచుకున్నారని సిట్ దర్యాప్తులో తేలింది. 2019లోనే ఫైబర్ నెట్ స్కాంపై 19 మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఏ1గా వేమూరి హరి ప్రసాద్, ఏ2 మాజీ ఎండీ సాంబశివరావుగా పేర్కొంది. కాగా చంద్రబాబుకు వేమూరి హరిప్రసాద్ అత్యంత సన్నిహితుడు. దీంతో ఫైబర్ నెట్ స్కాంలో చంద్రబాబు పాత్రను సీఐడీ గుర్తించింది.టెర్రా సాఫ్ట్‌కు అక్రమ మార్గంలో టెంబర్లు ఇవ్వడంపై సీఐడీ విచారణ జరిపింది. నిబంధనలకు విరుద్ధంగా టెండర్ గడువు వారం రోజులు పొడిగించినట్లు తేల్చింది. బ్లాక్ లిస్ట్‌లో ఉన్న

టెర్రా సాఫ్ట్‌కు టెండర్ దక్కేలా మేమూరి చక్రం తిప్పారు. ఫైబర్ నెట్ ఫేజ్-1లో రూ.320 కోట్లకు టెండర్లు వేయగా.. రూ. 115 కోట్ల అవినీతిని సీఐడీ గుర్తించింది. టెర్రా సాఫ్ట్‌కు టెండర్లు కట్టబెట్టేందుకు అవకతవకలు జరిగినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు.



పార్లమెంటు ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ సెప్టెంబర్ 19:
మూడు దశాబ్దాల చరిత్ర కలిగిన మహిళా రిజర్వేషన్ బిల్లు మళ్లీ తెరపైకి వచ్చింది. సోమవారం రాత్రి కేంద్రం ఈ బిల్లుకు ఆమోదముద్ర వేయడంతో బుధవారం పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ జరగనుంది. దాదాపు 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లు మరోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుండడంతో మహిళల నుంచి హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో పలుమార్లు ఉభయ సభల ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు వచ్చినా.. ఆమోదం పొందలేకపోయింది. ఈసారి ఉభయసభల్లో బిల్లు పాస్ అయితే.. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలు, రాజ్యసభలు, లోక్‌సభల్లో మహిళల ప్రాతినిధ్యం 15 శాతంలోపే ఉంది.

మిగతాది 3లో...

తెలుగుదేశంతో దోస్తీ బిజెపి?

మిగతాది 3లో...

సిల్క్ స్కాం వాదనలు పూర్తి తీర్పు రిజర్వు.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19:
సిల్క్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై ఏపీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. దాదాపు ఇరుపక్షాలు ఐదు గంటలపాటు వాదనలు సాగాయి. వాదనలు ముగిసిన తర్వాత తీర్పును న్యాయస్థానం రిజర్వు చేసింది. రెండు రోజుల్లో తీర్పు వెలువరించే అవకాశం ఉంది. ఈ కేసులో ఇరు పక్షాల తరఫున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు. కీలక అంశాలను ప్రస్తావించారు.

మిగతాది 3లో...

రంగంలోకి నారా బ్రాహ్మణి?

మిగతాది 4లో...

మన ప్రభుత్వంలో నీటి ప్రాజెక్టులతో కరువు నేల సుభిక్షం. సీఎం జగన్

చంద్రబాబు తొమ్మిదేళ్ల సీఎంగా ఉండి హంద్రీనీవాకు ఖర్చు చేసింది కేవలం రూ.13 కోట్లు అయితే.. మహానేత వైయస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రూ.6 వేల కోట్లతో కాల్వను నిర్మించారని గుర్తు చేశారు. ఈ రోజు ఆ ప్రధాన కాల్వపై తుములు పెట్టి లిఫ్టుల ద్వారా నీరు చెరువులకు తీసుకువెళ్తున్నామని చెప్పారు. ప్రస్తుత కాలంలో వాతావరణ మార్పులు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని, పడితే ఒకేసారి కుంభవర్షం కురుస్తుందని ఆ సమయంలో నీరు స్టోర్ చేసుకోలేకపోతే.. వరదలు వచ్చే రోజులు కూడా తక్కువేనని, ఈ మార్పులను పరిగణలోకి తీసుకొని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు తీసుకెళ్తు అడుగులు పడుతున్నాయని తెలిపారు.

అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు ప్రారంభించాం.. వెలిగొండ ప్రాజెక్ట్ ను వడివడిగా పూర్తి చేస్తున్నాం.

కరువుతో ఉన్న ప్రకాశం జిల్లాను పట్టించుకునే నాథుడు లేడుని మన కళ్లెదుటే వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని సీఎం తెలిపారు.గతంలో దివంగత నేత హయాంలో ఒక్కటో టన్నల్ 12 కిలోమీటర్లు పూర్తి అయ్యాయని, 2వ టన్నల్‌లో 8 కిలోమీటర్లు పూర్తి చేశారని చెప్పారు, చంద్రబాబు ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక వేగంగా పనులు జరుగుతున్నాయని, అక్టోబర్ నెలలో 1వ టన్నల్ పనులు పూర్తి చేసి ప్రారంభించి జాతికి అంకితం చేస్తానని సీఎం వెల్లడించారు.

మీ బిడ్డ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ జరిగిన మంచిని గమనించండి.

మీ బిడ్డ అధికారంలోకి రాకముందు.. చంద్రబాబు పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల గురించి ఆలోచన చేయండి, చిత్రావతి, పైడిపాలెం, బ్రహ్మంసాగర్, గండికోట ప్రాజెక్టులకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది ఆవేదన వ్యక్తం చేశారు. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి ప్రాజెక్టు కెపాసిటీ పెంచామని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పూర్తి స్థాయిలో నీటిని నింపుతున్నాని, గతానికి ఇప్పటికి మధ్య ఉన్న తేడాను గమనించాలని ప్రజలను కోరారు.

"ఈ రోజు ప్రభుత్వ స్కూళ్లన్నీ ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు అయ్యాయి. ఐఎఫ్‌బీ ప్యానల్స్ వచ్చాయి. 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇస్తున్నారు. నాడు%--%నేడుతో మార్పులు జరుగుతున్నాయి. మనం ఎప్పుడు చూడని విధంగా విలేజ్ క్లినిక్స్‌లు, మారిపోయిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఆసుపత్రులు కనిపిస్తున్నాయి. 17 కొత్త మెడికల్ కాలేజీలు కనిపిస్తున్నాయి. 53 వేల మంది డాక్టర్లు, సిబ్బందిని నియమించాం. ఆరోగ్య సురక్ష పేరుతో ప్రతి ఇంటికి వస్తున్నారు. ఉచితంగా టెస్టులు చేయించి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. వ్యవసాయ రంగంలో ఆర్‌బీకేలు మిమ్మల్ని చేయిపట్టుకుని నడిపిస్తున్నారు. ఈ%--%క్రాప్ నమోదు జరుగుతుంది. పంటల కొనుగోలు జరుగుతుంది. ప్రతి అడుగులోనూ కూడా చెయ్యి పట్టుకుని నడిపిస్తున్నాం"– సీఎం జగన్

సామాజిక న్యాయంలో మన ప్రభుత్వానికి ఎవరు సాటిలేరని, అబద్ధాలు నమ్మవద్దని, మోసాలు, అబద్ధాలు రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువవుతాయని సీఎం పేర్కొన్నారు. మనకు ఎల్లో మీడియా, దత్తపుత్రుడులేని. తాను నమ్ముకున్నది.. మంచి చేయడం, ఆ మంచి మీ ఇంట్లో జరిగితే మీ బిడ్డకు తోడుగా నిలబడాలని సీఎం పిలుపునిచ్చారు. గతానికి, ఇప్పటికీ తేడా గమనించాలని కోరారు. దేవుడి దయ వల్ల మీకు ఇంకా మంచి చేసే పరిస్థితులు రావాలని, దేవుడి ఆశీస్సులతో మీకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటూ సీఎం జగన్ సెలవు తీసుకున్నారు.

చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

- 7వ రోజు దీక్షల్లో పాల్గొన్న రైతులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 7వ రోజు మంగళవారం రైతు సంఘ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు ఎన్నో రకాల మేలు జరిగిందని, అప్పటి టిడిపి ప్రభుత్వంలో తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మించి రైతుల పొలాలను సస్యశ్యామలం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో జిల్లాలో ఎన్నో ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు. రైతు రథం పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ట్రాక్టర్లు రైతులకు సబ్సిడీలో పంపిణీ చేశారని, గతంలో ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రైతులకు పనిముట్లు అయితేనేమి రైతులకు యంత్రాలను టిడిపి ప్రభుత్వంలో ప్రవేశపెడితే జగన్ వాటన్నిటిని తొలగించాలని ఆరోపించారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. చంద్రబాబు అరెస్టుకు జగన్, వైకాపా నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

టిడిపి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి మాండ్ర శివానందరెడ్డి నంద్యాల తాలూకా ఆఫీసు ఎదురుగా భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు, లోకేష్ కు రాష్ట్రంలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక రాజకీయ కక్షతోనే అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్లో రెండు లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి పొందారని, ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారని, జగన్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. అనంతరం దీక్షలో పాల్గొన్న రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు.

7 వ రోజు ధీక్షలో కూర్చున్న రైతు నాయకులు,రైతులుతెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటిపల్లె హరి బాబు,రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరు రామ గోపాల్ రెడ్డి,తులసిశ్వర రెడ్డి,రవి బాబు,గడ్డం మధు మోహన్ రెడ్డి,బొర్రా సుబ్బారావు,వెంకటేశ్వర రెడ్డి,పేరయ్య చౌదరి,రమణ రెడ్డి, వెంకటేస్వర్లు,శ్రీనివాసులు, రెడ్డి,నాయుడు,కొమ్ము హరి,పెద్దకొట్టాల కొండా రెడ్డి, వెన్నపూస విశ్వేశ్వర రెడ్డి,తిమ్మ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,చిలకల నాగేంద్రుడు,వెంకటేసులు,పేతురు,బాలుడు, సుబ్బారాయుడు,మహేశ్వర రెడ్డి, పూసులూరు గ్రామ రైతులు మరియు రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సాయంత్రం దీక్షను నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ,పార్లమెంట్ ఇంచార్జి మండ్ర శివనంద రెడ్డి ధీక్షలో పాల్గొన్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింపజేశారు.



పిడిఎస్ యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ అక్రమ అరెస్టును ఖండించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డోన్ పర్యటనకు ఆటంకం కలిగిస్తారని ఉద్దేశంతో పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎండి రఫీ ని సోమవారం అర్ధరాత్రి ముందస్తు హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఖండించారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులను వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను ప్రశ్నించే వారిని అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేస్తున్నారని ఆయన ప్రభుత్వ చర్యలను ఖండించారు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు పిడిఎస్యు పోరాటాలు నిర్వహిస్తుందని విద్యా రంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎండి రఫిని ముందస్తుగా అరెస్టు చేయటం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును హరించే విధంగా ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నాడని ఆయన విమర్శించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నియంతృత్వ ధోరణి విడనాడకపోతే భవిష్యత్తులో విద్యార్థుల నుండి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ అక్రమ అరెస్టును ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక శ్రీనివాస సెంటర్ నందలి ఏపీ టి ఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప డివిజన్ అధ్యక్షులు ఎస్ మహమ్మద్ ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకులు రఫీ కాజామియా మౌలిసా పి డి ఎస్ యు డివిజన్ నాయకులు సాదిక్,వినండి బాలాజీ నవీన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బాబుతో నేను పోస్టు కార్డు ఉద్యమానికి విశేష స్పందన.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19
నంద్యాల పట్టణంలోని స్థానిక రాజ్ థియేటర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్. డి.ఫిరోజ్ ఆధ్వర్యంలో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబుకు మీతో మేము ఉన్నాము అంటూ దాదాపు 10వేల పోస్టు కార్డులు పంపడం జరిగింది. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ పోస్టు కార్డు రాసి చంద్రబాబు కు అండగా ఉన్నామని చాటి చెప్పారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ పోస్టు కార్డు ఉద్యమానికి విశేష స్పందన లభించిందని ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి చంద్రబాబుకు మీకు మీకు మేము ఉన్నామంటూ సంతకాల చేసి ఉత్తరాలు రాశారని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అంతిమ ఘడియలు నడుస్తున్నాయని ఎన్ని కుట్రలు చేసిన చంద్రబాబు నాయుడు మచ్చలేకుండా బయటకు వస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్ర రావు.బిసి సెల్ అధికార ప్రతినిధి గోవింద్ నాయుడు. ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి దూమవత్ స్వామి నాయక్.పట్టణ కార్యదర్శులు ఎన్ ఎమ్.డి షాకిర్ సుహైల్ రానా కౌన్సిలర్ జైనాబ్ బీ. నాగార్జున.నాయకులు అక్బర్ సైలబ్ తదితరులు పాల్గొన్నారు.

77 చెరువులకు జలకళ కార్యక్రమం.

రైతుల త్యాగం తెలిసిన ప్రభుత్వం తెలిసిన సీఎం ఇప్పుడు ఉన్నారు, ఈ ప్రాంతం సస్యశ్యామలం కాబోతుంది, గాజులదిన్నె ప్రాజెక్ట్ అనేక ప్రాంతాలకు నీరందించే ప్రాజెక్ట్, ఈ విజయం మీదే, ఒక చెరువు కట్టాలంటే ఒక రాజుకు ఎన్నో గుణాలు ఉండాలంట, ప్రజలు సుభిక్షంగా ఉండాలనే నమ్మకం సీఎంగారిది, రాయలు కట్టిన చెరువులు ఇక్కడ ఉన్నాయి, దశాబ్దం కింద ఒక్కగానొక్క కొడుకు రాష్ట్రానికి సేవ చేయాలని ముందుకొస్తే ధైర్యంగా పంపిన అమ్మ విజయమ్మను, మన సీఎంగారిని ఎంత అభినందించినా తక్కువే, డోన్ మాత్రమే ఈ రాష్ట్రంలో ఏకైక మాడల్ నియోజకవర్గంగా ప్రకటించారు. ఈ రోజు తండ్రి కొడుకులు యాత్రలు చేస్తున్నారు, ప్రతి ఊరికి వెళ్ళి అభివృద్ధి ఎక్కడ అంటూ పచ్చి అబద్దాలు చెప్తున్నారు, ఒక్క డోన్ నియోజకవర్గంలోనే రోడ్లు చూడండి, మన సీఎంగారు మనపై చూపిన అభిమానం వల్లే ఇదంతా, మా నియోజకవర్గంలో పిల్లలకు చక్కటి చదువులు కావాలని అడిగిన వెంటనే స్కూల్స్, జూనియర్ కాలేజ్‌లు, హాస్టల్స్ కడుతుంది వాస్తవం కాదా అని అడుగుతున్నా, వేలాదిమంది పిల్లలు మంచి చదువులు చదువుతున్నది ఎవరి వల్ల, మన సీఎంగారి వల్ల, డోన్ నియోజకవర్గంలో 300 కోట్లతో 130 పైగా గ్రామాలకు ఓవర్ హెడ్ ట్యాంక్‌లతో శుభ్రపరిచిన నీరు అందబోతుంది ఎవరి వల్ల, మన సీఎంగారి వల్ల కాదా, అనేక క్షేత్రాలు, షాదీఖానాలు కడుతుంది వాస్తవం కాదా, పర్యాటక కేంద్రాలు కడుతుంది వాస్తవమా కాదా, డోన్‌లో అభివృద్ధి సీఎంగారి చల్లని చూపు వల్లే, సాధ్యం కాని పని చేపట్టడమే ముందు చేయాలి, ఇవన్నీ చేసింది సీఎం గారా కాదా, ప్రతిపక్ష నాయకుడు అవకతవకలు చేసి రూ. 300 కోట్లకు పైగా కుంభకోణం చేస్తే దానికి నిరాహర దీక్షలు, దానికి తోడ్పాటు, ఎంత అన్యాయం, ఏపీ ప్రజలకు చైతన్యం లేదని, పిరికివారమని అందుకే తను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పే వ్యక్తి వీరికి సపోర్ట్, ఇదంతా ప్రజలకు తెలియజేసేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలకు వివరిస్తాం. సీఎంగారు ఎంత సింపుల్‌గా ఉన్నారో చూడండి, కాకీ ప్యాంట్, వైట్ షర్ట్ మాత్రమే, ఏపీలో ప్రతి పేదవాడికి ధన, మాన, ప్రాణ రక్షణ మన సీఎంగారు ఇస్తున్నారు, సీఎంగారికి ఒక విన్నపం, మా నియోజకవర్గంలో సూక్ష్మ సేదం ఇంకా ప్రోత్సహించాలి, డోన్ పట్టణానికి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజ్, బేతంచెర్లలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను, జై హింద్ జై జగనన్నా.

సిపిఐ నేతల అక్రమ అరెస్టులను ఖండించండి.

CPI
భారత కమ్యూనిస్టు పార్టీ
నంద్యాల జిల్లా సమితి

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:
బెతంచెర్ల, ప్యాపీలి, డోన్ ప్రాంతాల రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేసిన, మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ, యువజన రంగ, రైతుల, ప్రజా సమస్యలు పరిస్కారం చేయాలనీ డిమాండ్ చేసిన సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు సుగుణమ్మ, రాధాకృష్ణ, మోట రాముడు, మరియు సిపిఐ ప్రజా సంఘాల నేతలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని సంజీవ్ నగర్ సర్కిల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, బియ్యం కేయు జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు, జిల్లా సమితి సభ్యులు హరినాథ్,సామెలు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం సెప్టెంబర్ 20- 2023

రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని నమ్మితేనే ఆదరించండి.- సీఎం జగన్

రాయలసీమ నీటి కష్టాలు తనకు తెలుసని, కరువు జిల్లాలకు సాగు, తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలకు మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందుతుందన్నారు.
లక్కసాగరం పంప్‌హౌస్ ద్వారా 77 చెరువులకు నీరు అందుతుందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి చెరవులకు నీటి కేటాయింపు జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదన్నారు. ఎన్నికలకు 4 నెలలకు ముందు చంద్రబాబు జీవోలు, శంకుస్థాపనలు చేశారన్నారు. ప్రాజెక్ట్ కోసం భూమిని కూడా కొనుగోలు చేయలేదని, కేవలం టెంకాయలు కొట్టడానికి ఏదో నామమాత్రంగా 8 ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశానన్నారు. అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీర్చేందుకు చర్యలు తీసుకున్నానన్నారు. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.
హంద్రీనీవాను దివంగత మహానేత వైఎస్సార్ పూర్తి చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ హయాంలో ప్రజలకు మంచి జరుగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్ట్‌ల పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. రూ.253 కోట్లతో ప్రాజెక్ట్‌ను పూర్తి చేశామన్నారు. డోన్, పత్తికొండ నియోజకవర్గాలకు మంచి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్ట్‌లను పట్టించుకోని పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ లిఫ్ట్ పనులు చేపట్టామన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను వడివడిగా పూర్తి చేస్తున్నామన్నారు.
రెండో టన్నెల్ పూర్తి చేసి అక్టోబర్‌లో ప్రారంభిస్తున్నామన్నారు. కరువుతో అల్లాడుతున్న సీమకు మంచి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది తమ ప్రభుత్వమేనన్నారు

బాల గణేష్ ఆధ్వర్యంలో దసరా వేషాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:
కంప్యూటర్ యుగంలో యువత దృష్టి సెల్ ఫోన్ లకు పరిమితం అయింది.పూర్వకాలంలో పెద్దలు ఎన్నో కళారంగాలలో పాల్గొనేవారు.హరికథ,బుర్రకథ,తోలుబొమ్మలాటలు,ఏకపాత్రాభినయం,నాటకాలు,పండుగ,పర్వదినాల్లో వేషధారణలతో యువత పాల్గొని ఆకట్టుకునే వారు.రేడియో,రికార్డర్,బుల్లితెర, టివిల నుంచి చేతిలో ఇమిడిపోయే సెల్ ఫోన్లు రావడంతో మారిన కాలానికి అనుగుణంగా ఆటలు,వేషాలు,కళారంగం కుదేలు అయిపోయింది.దసరా నవరాత్రులు కు వేషాలు అందరినీ ఆకట్టుకునేవి.కంప్యూటర్ ,సెల్ ఫోన్ యుగం కావడంతో యువత కంప్యూటర్లకు పరిమితం కావడంతో కళారంగం మరుగున పడిపోయింది.దాతలు ముందుకు రాకపోవడంతో కొన్నేళ్లుగా వేషాలు చూడాలంటే భూతద్దం వేసినా కనిపించడం లేదు.ఈ నేపథ్యంలో లోనే బొమ్మలసత్రం పై ఓవర్ బ్రిడ్జి క్రింద కొన్నేళ్లుగా ఏర్పాటు చేస్తున్న బాల గణేష్ యూత్ కు మంచి ఆలోచన వచ్చింది.గత 9 ఏళ్లుగా విగ్రహాలను ఏర్పాటుచేసిన వారు 9 వ వార్షికోత్సవం సందర్భంగా దసరా వేషాలు అంతరించి పోకుండా వినూత్నంగా ఈ ఏడాది వినాయక చవితి పండుగ సందర్భంగా రేపు సాయంత్రం 6 గంటలకు దసరా వేషాల మాదిరిగా వినాయక చవితి వేషాలు అందరూ చూసి ఆనందించడానికి ఏర్పాటు చేశారు.కళలను ఆదరించెందుకు బాల గణేష్ చేస్తున్న ప్రయత్నానికి కనీసం మనము వేషాలు చూసేందుకు వెళ్ళి వారి ప్రయత్నానికి మన వంతు ఊపిరి పొద్దాం.యువత అన్నిరంగాల్లో ముందుకు వెళతారని ఆశిద్దాం

వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను వెంటనే బర్తరఫ్ చేయాలి.

-ఇప్పటివరకు జరిగిన కౌన్సిలింగ్ వెంటనే రద్దుచేసి మొదటి నుంచి కౌన్సిలింగ్ నిర్వహించాలి.

- విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని సవరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.

-విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.

- విజయవాడలో వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ దగ్గర దీక్ష లు చేపడతామని హెచ్చరించారు.

-జే లక్ష్మీ నరసింహ యాదవ్ కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 19:
మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ 54000 ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు
రిజర్వేషన్ కేటగిరిలో, 60000 ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు ఓపెన్ కేటగిరిలో సీట్లు కేటాయించిన వైయస్సార్ హెచ్ ఎస్.
ఓపెన్ కాంపిటీషన్ లో ఎంబీబీఎస్ సీటు పొందుటకు అర్హత కలిగిన బీసీ . ఎస్సీ .ఎస్టీ. మైనార్టీ .అభ్యర్థులకు ఓపెన్ కాంపిటీషన్ లో కేటాయించ కుండా రిజర్వేషన్ కేటగిరిలో కేటాయించడం వలన రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు పొందవలసిన అనేక మంది బీసీ అభ్యర్థులు ఎంబీబీఎస్ సీట్లు కోల్పోయారు.
సుప్రీం కోర్టు నిబంధనల మేరకు మొట్టమొదట ఓపెన్ కేటగిరి సీట్లను కేవలం ప్రతిభ ఆధారంగా భర్తీ చేయాలి.అటువంటప్పుడు 54 వేల ర్యాంక్ పొందిన బీసీ అభ్యర్థికి రిజర్వేషన్ కేటగిరి లో సీటు కేటాయించి 62 వేల ర్యాంక్ పొందిన అభ్యర్థికి ఓపెన్ కేటగిరి లో ఏ విధంగా కేటాయిస్తారు?.
2020 లో గౌరవ ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సూచన మేరకు మన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీ ఇచ్చిన నివేదికను అనుసరించి %+ూఅశీ% 151 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. వన్ టైమ్ ఆల్ ఆప్షన్స్ అనే నిబంధన దీని వలన అమలులోనికి వచ్చింది. ఒక సారి అభ్యర్థులు పెట్టిన ఆప్షన్స్ ను ఎవరూ మార్చడానికి అధికారం లేదు. అయితే యూనివర్సిటీ అధికారులు చట్ట విరుద్ధంగా అభ్యర్థులు పెట్టుకొన్న కొన్ని ఆప్షన్స్ ను తొలగించి తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి ఓపెన్ కాంపిటీషన్ లో ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థికి రిజర్వేషన్ లో సీట్లు కేటాయించి బీసీ అభ్యర్థులకు ద్రోహం తలపెట్టారు.

జిల్లా కార్యాలయం రాజీవ్ గాంధీభవన్
కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ జిల్లా

నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రెండవ రౌండ్ ఎం బి బి ఎస్ అడ్మిషన్స్ ను తక్షణమే రద్దు చేసి నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలి. సోమవారం లోపల ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే విజయవాడలో వైఎస్ఆర్ హెల్తి యూనివర్సిటీ దగ్గర దీక్ష చేపడతానని హెచ్చరించారు.

తెలుగుదేశంతో దోస్తీ బిజెపి?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19: ఏపీలో పొత్తుల విషయంలో బిజెపి సానుకూలంగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతానికి జాతీయ నాయకులు ఎవరూ నోరు మెదపడం లేదు. బిజెపి రాష్ట్ర నాయకులు మొత్తం సానుకూలంగా ఉన్నారు. పొత్తులపై బిజెపి పెద్దలతోనే నేరుగా మాట్లాడుతానని పవన్ ప్రకటించడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమర్థించారు. మమ్మల్ని విస్మరించి.. అగ్రనేతలతో చర్చిస్తానన్న పవన్ మాటలతో పురందేశ్వరి నుంచి విమర్శలు వస్తాయని భావించారు. కానీ ఆమె పవన్ వ్యాఖ్యలను స్వాగతించారు. అగ్రనేతలతో చర్చించడమే కరెక్ట్ అని తేల్చేశారు. తద్వారా తాము పొత్తులకు రెడీగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చారు.
ప్రస్తుతం ఏపీలో బిజెపి బలమైన ఓటు బ్యాంకు ఉన్న పార్టీ కాదు. అయినా సరే పొత్తులకు వెనకడుగు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీతో కలవడం బిజెపి అగ్ర నేతలకు ఇష్టం లేదని టాక్ నడుస్తోంది. కానీ అటువంటిదేమీ లేదని రాష్ట్ర బిజెపి నాయకులు కొంతమంది చెప్పుకొస్తున్నారు. కచ్చితంగా ఎన్నికల్లో కలిసి నడుస్తామని చెబుతున్నారు. కానీ తమకు తాముగా ప్రకటించడం లేదు. కేవలం పవన్ వ్యాఖ్యలను, ప్రయత్నాలను మాత్రం సమర్థిస్తున్నారు. తమకు కూడా పొత్తు అవసరమేనని అంతర్గతంగా చెబుతున్నారు. బాహాటంగా చెప్పేందుకు మాత్రం వారికి ధైర్యం చాలడం లేదు.కేంద్ర పెద్దలను కలిసి చర్చిస్తానని పవన్ ప్రకటించిన తర్వాత.. దానిని పురందేశ్వరి సమర్థించారు. ఇది అధికార వైసీపీకి మింగుడు పడడం లేదు. చర్చించడానికి పవన్ ఎవరని.. రాష్ట్ర బిజెపి నాయకులు డమ్మీ అంటూ వైసీపీ సోషల్ మీడియాలో తెగ ప్రచారం చేస్తున్నారు. పవన్ అలా ప్రకటించిన వెంటనే పురందేశ్వరి కౌంటర్ ఇచ్చి ఉంటే.. వైసిపి దానిని తనకు అనుకూలంగా మార్చుకునేది. కానీ పురందేశ్వరి నోటి నుంచి పవన్ పై సానుకూల వ్యాఖ్యలు రావడంతో వైసిపి షాక్ కు గురైంది.పైగా బిజెపి అగ్ర నేతలు ఎవరూ నోరు మెదపకపోవడంతో వైసిపి డిఫెన్స్ లో పడిపోయింది.
టిడిపి తో పొత్తును ప్రకటించిన పవన్.. తన వెనుక బిజెపి ఉందన్న సంకేతాలు ఇచ్చారు. బిజెపి కలిసి వస్తుందని కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో భారతీయ జనతా పార్టీ అనుమతయిన తీసుకుని ఉండాలి.. లేకుంటే కటీఫ్ అని చెప్పినా ఉండాలి. ఈ అనుమానం వైసీపీని వెంటాడుతోంది. ప్రస్తుతానికైతే బిజెపి అగ్రనేతలు గుంభనంగా ఉండవచ్చు కానీ.. టిడిపి తో పొత్తునకు వారు సానుకూలంగా ఉన్నారన్న వార్తలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. తమ ద్వారా తప్పులు చేయించి.. చంద్రబాబుకు సానుభూతి వచ్చేలా ప్లాన్ చేశారా అన్న అనుమానం కూడా వైసీపీలో ఉంది. వైసీపీ సర్కార్ పై ప్రజా వ్యతిరేకత వచ్చేలా రామోజీ ఫిలిం సిటీ లో వ్యూహరచన జరిగిందని అనుమానిస్తున్న వైసిపి నాయకులు ఉన్నారు. ఇటువంటి తరుణంలో వైసీపీ బీజేపీ అగ్రనేతల వైపు అనుమానపు చూపులు చూస్తుండడం విశేషం

బండి ఆత్మకూరులో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 19:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం భాగంగా ఈనెల 20వ తేదీ బండి ఆత్మకూరులో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. బండి ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

సిల్క్ స్కాం వాదనలు పూర్తి తీర్పు రిజర్వు.

అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-%ూ%, అసలు ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో ఆధారాలు చూపకపోవడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఇప్పటికీ తెరిచే ఉండటం, వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్థితులను చంద్రబాబు తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఎన్నికల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పన అని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరఫు న్యాయవాదులు హరీశ్ సాల్వే, సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు.
షెల్ కంపెనీల ద్వారా నగదు వెళ్లిందని ఏపీ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించారు. ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ దశలో దర్యాప్తు విషయంలో న్యాయస్థానం కలుగజేసుకోరాదని సూచించారు. కార్పొరేషన్ సంబంధించి న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయాలని కోరారు. అందుకు వారం రోజులు గడువు ఇవ్వాలని కోరారు. వాదనలు ఈరోజు వినిపించాలని బెంచ్ కోరింది. కౌంటర్ వాదనలు వినిపించడంతో ఇరువైపుల వాదనలు పూర్తయ్యాయి. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.

పార్లమెంటు ముందుకు మహిళా రిజర్వేషన్ బిల్లు.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. మొత్తం 543 మంది లోక్‌సభలో 78 మంది మహిళలు ఉన్నారు. ఇది 14.4 శాతం. రాజ్యసభలో 24 మంది మహిళా ఎంపీలు అంటే 14 శాతం మంది ఉన్నారు. అనేక రాష్ట్రాల అసెంబ్లీలలో 10 శాతం కంటే తక్కువ మహిళా రిజర్వేషన్లు ఉన్నాయి. త్రిపురలో 15 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 14.44 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 13.7 శాతం, జార?ండ్‌లో 12.35 శాతం మహిళా రిజర్వేషన్‌లు ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో బీహార్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో 10-12 శాతం మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు.
ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, ఒడిశా, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, త్రిపుర మరియు పుదుచ్చేరిలలో 10 శాతం కంటే తక్కువ మహిళా ప్రాతినిధ్యం ఉంది.
రాష్ట్ర అసెంబ్లీలలో మహిళా ప్రాతినిధ్యం ఇలా..
త్రిపుర: 15 శాతం, ఛత్తీస్‌గఢ్: 14.44 శాతం, పశ్చిమ బెంగాల్: 13.70 శాతం, జార?ండ్: 12.35 శాతం, రాజస్థాన్: 12, ఉత్తరప్రదేశ్: 11.66 శాతం, ఢిల్లీ %చీజు%: 11.43 శాతం, ఉత్తరాఖండ్: 11.43 శాతం, పంజాబ్: 11.11 శాతం, గుజరాత్: 10.79 శాతం, బీహార్: 10.70 శాతం, హర్యానా: 10 శాతం, సిక్కిం: 9.38 శాతం, మధ్యప్రదేశ్: 9.13 శాతం, ఒడిశా: 8.9, మహారాష్ట్ర: 8.33 శాతం, మణిపూర్: 8.33 శాతం, ఆంధ్రప్రదేశ్: 8.00 శాతం, మణిపూర్: 8 శాతం, కేరళ: 7.86 శాతం, గోవా: 7.50 శాతం, తమిళనాడు: 5.13 శాతం, తెలంగాణ: 5.04 శాతం, అరుణాచల్ ప్రదేశ్: 5 శాతం, మేఘాలయ: 5 శాతం, అస్సాం: 4.76 శాతం, కర్ణాటక: 4.46 శాతం, నాగాలాండ్: 3.33 శాతం, పుదుచ్చేరి: 3.33 శాతం, జమ్మూ కాశ్మీర్: 2.30 శాతం, హిమాచల్ ప్రదేశ్: 1.47 శాతం, మిజోరం: 0 శాతం

మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావుకు రైతులు రుణపడి ఉంటాం

సదాశివనగర్
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో మంగళవారం గండి పూడ్చే పనులు చేపట్టడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఇందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఇరిగేషన్ సి ఈ శ్రీనివాస్ మరియు సిబ్బంది తోపాటు మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు లకు 24 గంటలు గడవక ముందే పనులు ప్రారంభం అవడం తోరైతులు రుణపడి ఉంటామని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అధికారులకు తమ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కృతజ్ఞతలు తెలిపారు.

తొమ్మిదో రోజుకు చేరుకున్న అంగన్వాడి టీచర్ల ధర్నా

అయినా దిగిరాని ప్రభుత్వం

సదాశివనగర్
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు అంగన్వాడి టీచర్ల ధర్నా మంగళవారం కు తొమ్మిదవ రోజు చేరుకుంది అయినా దిగరాన్ని ప్రభుత్వం. దీంతో మీడియాతో అంగం టీచర్లు మాట్లాడుతూ వాళ్ళ డిమాండ్స్ అయినటువంటి అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, రిటైర్మెంట్ దాన్ ఫీట్స్ కల్పించాలి, కనీస వేతనం 26000 ఇవ్వాలి, ఈఎస్ఐ ఆర్ఎఫ్ఐ సౌకర్యం కల్పించాలి, ప్రమాద బీమా అంగన్వాడి టీచర్ కి పది లక్షలు, ఆయనకు ఐదు లక్షలు కల్పించాలి, అన్ లైన్ విధానాన్ని రద్దు చేయాలి, ప్రతినెల 1వ తేదీ వరకు నెలసరి వేతనం చెల్లించాలి, రిటైర్మెంట్ వయసు తగ్గించి, బెనిఫిట్ ఎక్కువ ఇవ్వాలి, మట్టి ఖర్చులు చెల్లించాలి, గ్రాడ్యుటి చెల్లించాలి, అని అంగన్వాడి టీచర్లు ఆయాలు మీడియా ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్స్ వివరించడం జరిగింది. అంతేగాక ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గర దాకా ర్యాలీ తరపున నడుచుకుంటూ వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సునంద, సిద్ధలక్ష్మి ,చిన్నబాయి, లలిత, అంగన్వాడి టీచర్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

రంగంలోకి నారా బ్రాహ్మణి?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19: ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు సంచలనాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరిగాయి. చంద్రబాబు అరెస్టుతో ఆయన తనయుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది. ప్రస్తుతం లోకేష్.. తన తండ్రిని జైలు నుంచి బయటకు తెచ్చేపనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు ఎవరు భుజాన వేసుకుంటారు..? పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేదెవరనేదానిపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈ దశలో జూనియర్ ఎన్టీఆర్ పేరు వినిపిస్తున్నా ప్రస్తుతానికి ఆయన సినిమాలకే పరిమితమయ్యారు. బాబు అరెస్టుపై కనీసం స్పందించలేదు కూడా. బాలకృష్ణ పార్టీని నడిపిస్తారనుకుంటున్నా అది అంత ఈజీ కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాంటి సమయంలో ఇప్పుడు అందరినోటా ఒకేపేరు వినిపిస్తోంది. ఆమె అయితేనే పార్టీని నిలబెట్టగలరని తెలుగు తమ్ముళ్లంటున్నారు. ఆమె నారా భువనేశ్వరి కాదు.. నారావారి కోడలు, నందమూరి ఆడపడుతు నారా బ్రాహ్మణి ఎన్టీఆర్ మనవరాలిగా, బాలయ్య కుమార్తె, చంద్రబాబు కోడలిగా పార్టీని ముందుండి నడిపించే అన్ని అర్హతలు బ్రాహ్మణికి ఉన్నాయనే చర్చ జరుగుతోంది.

చంద్రబాబు అరెస్టయిన తర్వాత తొలిసారి మీడియా ముందుకు వచ్చి పాలిటిక్స్ మాట్లాడిన బ్రాహ్మణి.. ఎన్నికల వరకు పార్టీని నడిపించే బాధ్యత తీసుకుంటారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం లోకేష్.. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకే కార్యకర్తలకు, నేతలకు ధైర్యం చెప్పే బాధ్యతను బ్రాహ్మణి తీసుకోబోతున్నారట. పార్టీ కోసం పాదయాత్ర గానీ, బస్సు యాత్రగానీ చేపట్టే యోచనలో బ్రాహ్మణి ఉన్నట్లు సమాచారం.

చంద్రబాబు, లోకేష్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే ఆమె రంగంలోకి దిగుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే హెరిటేజ్ సంస్థను బ్రాహ్మణి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. భర్త, మామ పాలిటిక్స్ లో బిజీగా ఉంటున్నా కుటుంబ వ్యాపారాన్ని సక్సెస్ ఫుల్ గా ముందుకు తీసుకెళు_న్నారమె. ఆ అనుభవం రాజకీయాల్లోనూ పనిచేస్తుందని.. నందమూరి కుటుంబం అనే సెంటిమెంట్ కూడా బ్రాహ్మణికి ప్లస్ అవుతుందని రాజకీయ విశ్లేషకులంటున్నారు.

మరోవైపు లోకేష్ ను కూడా ఫైబర్ నెట్ కేసులో అరెస్టు చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో బ్రాహ్మణి రంగంలోకి దిగడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. గతంలో కూడా బ్రాహ్మణి పొలిటికల్ ఎంట్రీ ఇస్తారనే ప్రచారం జరిగింది. కానీ అది సాధ్యపడలేదు. అప్పట్లో చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ పార్టీని నడిపిస్తూ పాలిటిక్స్ లో బిజీగానే ఉన్నారు. కానీ ఇప్పుడు ఇద్దరికీ ప్రజల్లోకి వెళ్లే పరిస్థితుల్లేవు. దీంతో బ్రాహ్మణి పొలిటికల్ ఎంట్రీకి ఇదే సరైన టైమ్ అని..మహిళా సెంటిమెంట్ కూడా వర్కవుట్ అవుతుందని టీడీపీ బావిస్తోంది. ఐతే బ్రాహ్మణి నేరుగా రంగంలోకి దిగుతారా లేదా అనేది చంద్రబాబు బయటకు వచ్చేదానిపై ఆధారపడి ఉంటుందని కొందరంటున్నారు. ఇప్పటికిప్పుడు ఆమె ప్రజల్లోకి రాకపోయినా.. ఎన్నికల సమయంలో మాత్రం కీలకంగా మారే అవకాశాలు మాత్రం బాగానే ఉన్నాయనే పార్టీలోనే చర్చించుకుంటున్నారు.

మీకు చీము నెత్తురు లేదా?
సొంత ఊర్లకు వెళ్లి నిరసన తెలియజేయండి.!

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ సెప్టెంబర్ 19: ఏపీ మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్ గురించి నిర్మాత బండ్ల గణేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన ఐటీ, ఇతర వర్గాలు ర్యాలీలో బండ్ల గణేష్ మాట్లాడుతూ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. పుట్టుకను ఎంత ప్రేమిస్తామో.. చావును కూడా అంతే ప్రేమించాలి. అప్పుడే జన్మకు సార్థకత ఉంటుంది అని అన్నారు. బండ్ల గణేష్ మాట్లాడుతూ..

తెలుగు జాతికి పెద్ద. ఏపీ రాష్ట్రాన్ని 14 ఏళ్లు పరిపాలించిన వ్యక్తి చంద్రబాబు. ఒక విజనరీ రాజమండ్రి జైలులో మగ్గుతుంటే తిండి ఎలా తినాలనిపిస్తున్నది. నాకు చాలా కడుపు మంటగా ఉంది. చాలా బాధగా ఉంది. మీ వెంట నిలబడే వారు ఎవరో చూసుకోండి. ఈ వెంట నడిచే వారిని పక్కన పెట్టుకొండి. మీరు మళ్లీ రాష్ట్రాన్ని ఏలుతారు. దేశాన్ని శాసిస్తారు అని బండ్ల గణేష్ అన్నారు.

ర్యాలీలు, ధర్నాలు చేస్తే చంపుతారా? చంపాలంటే చంపుకోండి. చంద్రబాబు జైల్లో పెట్టిన దాని కంటే ఎక్కువేం కాదు. శ్రీకృష్ణుడికే తప్పలేదు. శ్రీరాముడికే వనవాసం తప్పలేదు. చంద్రబాబు కోసం దేనికైనా మేము సిద్ధంగా ఉన్నాం. కే.బి.ఆర్ పార్క్‌లో కాకుండా.. హైదరాబాద్‌లో ఉద్యోగాలు వదిలసి ఎవరి ఊళ్లకు వాళ్లం వెళ్లి పోదాం. ఊరిలో ధర్నాలు, నిరసనలు చేద్దాం. మన జాతి గర్వించే నాయకుడు చంద్రబాబు అని బండ్ల గణేష్ అన్నారు.

చంద్రబాబు లాంటి వ్యక్తి జైల్లో ఉంటే అన్నం తినబుద్ధి కావడం లేదు. చంద్రబాబును అభిమానించే వాళ్లం అని చెప్పుకొనే వారికి చీము నెత్తురు ఉంటే బయటకు వచ్చి నిరసన చేయండి అంటూ నిర్మాత బండ్ల గణేష్ పిలుపునిచ్చారు. ఐటీ ఉద్యోగులు నెల రోజుల పాటు ఉద్యోగాలు మానేసి సొంతూళ్లకు వెళ్లి ధర్నాలు చేయాలి ఆయన సూచించారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా వాళ్లకు సిగ్గు లేదు. వేరే నాయకుడైనా అరెస్ట్ అయితే ఈ పాటికి అగ్గి అయి ఉండేది. చంద్రబాబు విజన్ ద్వారా ఉద్యోగాలు పొంది, ఆయనను అడ్డం పెట్టుకొని ఎంతో సంపాదించారు. వారికి కనీసం చలనం లేదు. నేను కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడిని. భువనేశ్వరి నాకు తల్లి లాంటింది. వినాయక చవితి పండుగ కూడా చేసుకోలేదు. చాలా బాధగా ఉంది.

చీము నెత్తురు ఉంటే ఊళ్లకు వెళ్లండి. మనకు సొంత ఊళ్లు లేవా? ఊరి బొడ్రాయి వద్ద నిరసన చేయండి.కేబీఆర్ పార్కు, ఓఆర్ఆర్‌పై, అమెరికాలో నిరసనలు చేయడం కాదు. సెలవులు పెట్టి ఊరికి వెళ్లి నిరసనలు, ధర్నాలు చేయండి. కరోనా వస్తే రెండు నెలలు సెలవు పెట్టలేదా? అమెరికాలో ఉన్న వాళ్లు సొంత ఊర్లోకి వచ్చి ధర్నాలు చేయండి బండ్ల గణేష్ అన్నారు

శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులకు ఆది శంకరాచార్యుల 108 అడుగు విగ్రహ ఆవిష్కరణ కు ఆహ్వానము

జహీరాబాద్) మధ్యప్రదేశ్ లోని ఓంకారేశ్వర్ లో ఈనెల 21 తేదీనా దేశంలోనె అతి పెద్దఆది శంకరాచార్యుల లోహ విగ్రహం ఆవిష్కరణ ప్రారంభోత్సవానికి శ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ మరియు డాక్టర్ మహంత సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వార్లు శ్రీ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతులు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌవన్ నుంచి ఆహ్వానము అందినట్టు ఆశ్రమం వాసులు తెలిపారు శ్రీ ఆది శంకరాచార్యుల వారు సనాతన ధర్మాన్ని కాపాడి ఎన్నో స్తోత్రములను ప్రకరణ గ్రంథములను మరియు భగవద్గీత బ్రహ్మసూత్రాలకు భాష్యాలను రాసి మన సనాతన వైదిక ధర్మాన్ని కాపాడినారు జగద్గురు ఆదిశంకరాచార్యుల 108 అడుగుల విగ్రహా అవిష్కరణకు ఆహ్వానము రావడం ఆనందకరమణి డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారుశ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులకు ఆది శంకరాచార్యుల 108 అడుగు విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానము

మధ్యప్రదేశ్ లోని ఓంకారేశ్వర్ లో ఈనెల 21 తేదీనా దేశంలోనె అతి పెద్ద ఆది శంకరాచార్యుల లోహ విగ్రహం ఆవిష్కరణ ప్రారంభోత్సవానికి శ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ మరియు డాక్టర్ మహంత సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వార్లు శ్రీ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతులు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌవన్ నుంచి ఆహ్వానము అందినట్టు ఆశ్రమం వాసులు తెలిపారు శ్రీ ఆది శంకరాచార్యుల వారు సనాతన ధర్మాన్ని కాపాడి ఎన్నో స్తోత్రములను ప్రకరణ గ్రంథములను మరియు భగవద్గీత బ్రహ్మసూత్రాలకు భాష్యాలను రాసి మన సనాతన వైదిక ధర్మాన్ని కాపాడినరు జగద్గురు ఆదిశంకరాచార్యుల 108 అడుగుల విగ్రహా అవిష్కరణకు ఆహ్వానము రావడం ఆనందకరం అని డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు

కృతజ్ఞత సభకు హాజరైన రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు,ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

కంగ్టి) తడ్కల్ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించినందున మండలంలోని గ్రామాల ప్రజలు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు హాజరైన రాష్ట్ర ఆర్థిక మరియు ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు మరియు వివిధ గ్రామాల ప్రజలు.సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పట్టు విడువని విక్రమార్కుడి వలె మీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మీ తడ్కల్ మండలాన్ని ఏర్పాటు చేసేదాకా వదలకుండా మండలం ఏర్పాటు చేపించారని,నేడు మన రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని మన తడ్కల్ 2016 కు ముందు తరువాత ఏ విధమైన మార్పులు చెందిందో చూడాలన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి కల మండల ఏర్పాటు అది పూర్తి అయింది అని కానీ ఇంకా మండలం ఏర్పాటు చేయటం ఇష్టం లేని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి సురేష్ షేట్కార్ ,బీజేపీ నాయకులు విజయపాల్ రెడ్డి పక్క నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గంగారాం నాడు మండలం కావాలని రోడ్ల పై బైఠాయించి నేడు మండల ఏర్పాటు అనంతరం చేయంగనే వాళ్లకు మళ్ళ మళ్ళ ప్రజలను మబ్బే పెడదామని మండల ఏర్పాటు ఆపటానికి మూడు గ్రామాల ప్రజలను రెచ్చగొట్టే పని పెట్టుకున్నారు అన్నారు.ఇంత కాలం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది మేమే అని మునుముందు ఇంకా అభివృద్ధి చేసుకోవటం జరుగుతుందని నాడు ఏళ్లకు యేళ్లు ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లకు కాంగ్రెస్ వాళ్లకు మండలం ఏర్పాటు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు.కేసిఆర్ సారధ్యంలో మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కార్యక్రమంలో మండల ఏర్పాటు జరిగితే బి ఆర్ ఎస్ లో చేరతాను అని పలికిన యువనాయకులు నరేందర్ మరియు వారి సన్నిహిత వర్గం మంత్రి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ .మంజు శ్రీ జైపాల్ రెడ్డి,స్థానిక ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి,జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు,ఎంపీటీసీ శ్రీకాంత్,సర్పంచ్ మనోహర్,మండల పార్టీ అధ్యక్షుడు గంగారాం,మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచ్లు, ప్రజలు,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

Shot on OnePlus
By ravan
9/19/23
7:31 PM

శివ శక్తి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో గణనాథునికి ఘన పూజలు....

జహీరాబాద్ సెప్టెంబర్ 19 జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శివ శక్తి అసోసియేషన్ బాగా రెడ్డి పల్లి లో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో మొట్టమొదటి రోజు కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని కి ఘనంగా పూజలు నిర్వహించారు.పూజ కార్యక్రమంలో రచయిత కవి గాయకుడు పెద్దగొల్ల నారాయణ పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శివ శక్తి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. వరప్రసాద్, శ్రీనివాస్, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు

జహీరాబాద్) గ్రామము ఖాల్లీపూర్, నాల్కల్ మండల్, సంగారెడ్డి జిల్లా ఖాల్లీపూర్ గ్రామం లో శివాజీ సేన ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మంగళవారం రోజున పూజ కార్యక్రమాలు నిర్వహించి, ఆ విఘ్నేశ్వరునికి శివాజీ సేన సభ్యులందరూ కూడా ఆ విగ్నేశ్వరుని యొక్క పూజా కార్యక్రమం లో పాల్గొని విజయవంతంగా చేశారు ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

సార్వజనిక గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా అల్లాడి విరేశం ,శ్రీకాంత్ రెడ్డీ

ఎజహీరాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ రెడ్డి జహీరాబాద్ సార్వజని గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికున్నారు..........

జహీరాబాద్ సార్వజనిక గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన అల్లాడి వీరేశం

జహీరాబాద్) సార్వజనిక గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన అల్లాడి వీరేశం జహీరాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ రెడ్డి జహీరాబాద్ సార్వజని గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి సహకారంతో పట్టణంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి అందుకు అందరి సహకరించాలి అన్నారు.ద

ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ కు ఘన సన్మానం

జహీరాబాద్ ముదిరాజ్ సంఘం జహీరాబాద్ తాలూకా అధ్యక్షులు గా ఎన్నికైన పెదొడ్డి శంకర్ ముదిరాజ్ ను ఎల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సంస్థ చైర్మన్ మొరంగిపల్లి జైపాల్, శంకర్ ముదిరాజ్ కు అతిథి హోటల్ లో శాలువా పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ శంకర్ ముదిరాజ్ ఇంకెన్నోఅత్యున్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె ఎం ఆర్ యువ సేన జహీరాబాద్ కన్వీనర్ చింతల్ గట్టు శివరాజ్, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు బి ఆర్ ఎస్ నాయకులు గినియర్ పల్లి నర్సిములు నాయకులు రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు మనయ్యా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

పెద్ద శంకరంపేట్)

పెద్ద శంకరంపేట్ మండల కేంద్రం నుండి బుజ్రాన్పల్లి మీదుగా నారాయణఖేడ్ వరకు 1.20 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి.అనంతరం శంకరంపేట్ పట్టణానికి చెందిన పెద్దలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత కార్మికులకు సంఘం అధ్యక్షులు కీ"శే"విగ్రం రామ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి. ఛైర్మెన్ ఏరోళ్ళ శ్రీనివాస్,డీసీఎంఎస్ ఛైర్మెన్ శివకుమార్,జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి,స్థానిక ఎంపీపీ జంగం శ్రీనివాస్,జెడ్పీటీసీ విజయరామరాజు,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు,ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ గౌడ్,రాష్ట్ర మైనారిటీ నాయకులు మోహిద్ ఖాన్,జిల్లా మహిళా నాయకురాలు చింతల గీత రెడ్డి,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచ్లు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

TS/AP
PLUS 9
NEWS